సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | సోమవారం 16 నవంబర్ 2026

విశ్వశాంతి కై పురంలో పూజలు..!!

....విశ్వశాంతి... సమాజ శ్రేయస్సు కోసమే ప్రత్యక్ష అష్టోత్తర శత సువాసిని పూజా.

హిందూపురం: నవంబర్ 15 సీమ వార్త.



విశ్వశాంతి తో పాటు సమాజ శ్రేయస్సు దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యక్ష అష్టోత్తర శత సుహాసిని పూజ నిర్వహిస్తున్నామని అనంతపురం శ్రీ జ్ఞానపీఠం పీఠం నిర్వాహకులు మధుసూదన రావు పేర్కొన్నారు. హిందూపురం పట్టణానికి చెందిన రాజేంద్రప్రసాద్, సావిత్రి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక వాసవ ధర్మశాల హాలులో ఆదివారం 108 మంది మహిళలచే ప్రత్యక్ష అష్టోత్తర శత సువాసినీ పూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ ప్రసంగి స్తూ ప్రస్తుత కాలంలో మానవుడు అనేక రుగ్మతలతో బాధపడటం, సకాలంలో వర్షాలు కురవకపోవడం, కుటుంబ విలువలు బలహీన పడిపోవడం... ఇలా అనేక కారణాలతో సమాజం తప్పు దోవపడుతూ ప్రజలు అశాంతి వాతావరణం లో జీవిస్తున్నారని చెప్పారు. ఇలాంటి సమయంలో ఆధ్యాత్మిక భావన వైపు ప్రజల నడిపించడానికి శ్రీ జ్ఞానపీఠం ద్వారా ప్రజల్లో భక్తి ప్రేరణ పెంచడానికి సుహాసిని పూజ చేపడుతున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా గా ఉన్నప్పుడు మూడేళ్ల క్రితం అనంతపురంలో శత సువాసిని పూజ నిర్వహించామన్నారు. జిల్లా ఏర్పడినప్పుడ నుంచి శ్రీ సత్య సాయి జిల్లాలోని హిందూపురంలో నిర్వహించడమే తొలిసారి అన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన హిందూపురం బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కునూరు ఆదినారాయణ రావు, సంఘ సభ్యులు విజయ్ కుమార్, కోట్నూరు నాగేశ్వరరావు, దేశాయి మురళి, సాయిరాం తదితర ప్రముఖులకు జ్ఞాపికలు అందజేసి దుశ్యాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే భక్తులకు అన్నదానశీ నిర్వహించారు.



భవిష్యత్తు బాగున్న నేత

పరిటాల శ్రీరామ్..!!

....పరిటాల శ్రీరామ్ ఘనంగా సన్మానం.


.... పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో సన్మానించిన పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంఎస్ రాజు.

మడకశిర నవంబర్ 15 సీమ వార్త

కదిరి నియోజకవర్గ పరిధిలోని నల్లచెరువు జెడ్పీటీసీగా గెలుపొందిన పరిటాల శ్రీరామ్ కు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మడకశిర శాసనసభ్యులు టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు నేతృత్వంలో ఘన సన్మానం ఆదివారం జరిగింది. పుట్టపర్తిలోని తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో జిల్లా టీడీపీ నాయకులు పరిటాల శ్రీరామ్ ను పూలమాలలతో సత్కరించారు. శాలువాలు కప్పి, పూలబొకేలు ఇచ్చి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కాంక్షించారు. జిల్లాపార్టీని అత్యంత క్రమశిక్షణతో ముందుకు నడిపించడంతో పాటు కూటమి అభ్యర్థుల గెలుపులో కీలకపాత్ర పోషించిన ఎం.ఎస్.రాజు ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గంలోని అన్ని మండలాల జెడ్పీటీసీలు మడకశిర జడ్పిటిసి గుండుమల చంద్రప్ప, రోళ్ళ జడ్పిటిసి శ్రావణి, గుడిబండ జడ్పిటిసి లక్ష్మీదేవమ్మ, అమరాపురం జడ్పిటిసి శివరుద్రప్ప, ఆగలి జడ్పిటిసి ప్రమీల, ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ సింగల్ విండోఅధ్యక్షులు కన్నా, గణేష్ ,కన్వీనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







కార్యకర్తకు అండే జనసేన లక్ష్యం..!!

....మరణించిన జనసేన కార్యకర్త కుటుంబానికి...జనసేన పార్టీ నాయకులు ఆర్థిక సహాయం.

... నియోజకవర్గ పార్టీ నేత తోట్ల గంగాధర్ చేతుల మీదుగా... రూ, 50 వేల సాయం.

.... పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్.. పూల శివ.

అమడగూరు నవంబర్ 15 సీమ వార్త.

అమడగూరు మండలం బావిచెరువుపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త గొర్ల రమేష్ అనారోగ్య కారణాలతో మూడు రోజుల క్రితం మృతి చెందడం బాధాకరం. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు వారి స్వగ్రామం కు వెళ్లి వారి ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జనసేన పార్టీ నాయకుల సహకారంతో బాధిత కుటుంబానికి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని తొట్ల గంగాధర్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కష్ట కాలంలో కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవడమే జనసేన పార్టీ ఆశయం అని, బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ మేకల ఈశ్వర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ ప్రసాద్, సొసైటీ చైర్మన్ కె. నరేష్, వెంకటేష్ నాయక్, గందోడి సతీష్, కరుణాకర్, అనిల్, ఉత్తప్ప, జగదీష్, కిషోర్, దినేష్, వేణు, కొండబోయిన సతీష్, దేరంగుల ఉపేంద్ర, చక్రపాణి, రామ్మోహన్, ధనుంజయ, జయసింహ, ఒడిసి, అమడుగురు మండల జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



క్రీడల్లో....దివ్యాంగుల ప్రతిభ అమోఘం..!!

....జిల్లా స్థాయి పారా స్పోర్ట్స్ ఎంపికలకు విశేష స్పందనలి

....6 విభాగాల్లో నిర్వహించిన ఎంపికలకు హాజరైన 60 మంది దివ్యాంగ క్రీడాకారులు.

....ఉత్తీర్ణులైన క్రీడాకారులకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి. కిషోర్ రాజు

ధర్మవరం, నవంబర్ 15: సీమ వార్త.



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి మార్గదర్శకాల మేరకు, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశాలతో ఆదివారం ధర్మవరం పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి పారా స్పోర్ట్స్ ఎంపికలను ఘనంగా నిర్వహించారు. మొత్తం 6 క్రీడా విభాగాల్లో నిర్వహించిన ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుండి సుమారు 60 మంది దివ్యాంగ క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా హాజరై తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ మరియు పారా స్పోర్ట్స్ టెక్నికల్ కమిటీ సభ్యులు డాక్టర్ పి. పుల్లన్న, ఎన్. శ్రీనివాసులు, మరియు జి. శివప్ప విచ్చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి. కిషోర్ రాజు గారు మాట్లాడుతూ.. దివ్యాంగులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఈ ఎంపికలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ జిల్లా స్థాయి ఎంపికల్లో ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పారా స్పోర్ట్స్ పోటీలకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఎంపికల ప్రక్రియలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (ఐఎస్ఏ) కోచ్‌లు హుస్సేన్, ఓం ప్రకాష్, ప్రతాప్, శబరిగిరి మరియు డీఎస్ఏ సిబ్బంది పాల్గొని ఎంపికలను పర్యవేక్షించారు.





పంచాయితీ పోరు లో... మాజీ సైనిక ఉద్యోగి.

...తెలుగు దేశం పార్టీ పూర్తి మద్దతుతో చెన్నేకొత్తపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో మాజీ సైనిక ఉద్యోగి వడ్డే శ్రీనివాసులు.

...ప్రజా సేవ చేయడమే నా ఆశయం--- వడ్డే శ్రీనివాసులు.

....నేడు నామినేషన్ పత్రాలు దాఖలు

చెన్నేకొత్తపల్లి నవంబర్ 25 (సీమ వార్త): సైన్యంలో దేశం కోసం ప్రజల సంక్షేమం కోసం సేవలు అందించిన ఆయన తన జన్మనిచ్చిన గ్రామానికి, అలాగే సొంత గ్రామ పంచాయితీకి తన వంతు ప్రజా సేవ చెయ్యాలన్న సంకల్పంతో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచి ఎన్నికలలో టీడీపీ పూర్తి మద్దతుతో శ్రీ సత్యసాయి జిల్లా లోని మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రామానికి చెందిన వడ్డే కుళ్లాయప్ప కుమారుడు వడ్డే శ్రీనివాసులు చెన్నేకొత్తపల్లి గ్రామ పంచాయితీ సర్పంచి అభ్యర్థి స్థానానికి ఎన్నికల బరిలో పోటీ చేయనున్నారు. ఈయన ఇదివరకే సైనికుడుగా దేశ సేవలో 20 సంవత్సరాలు గా దేశ సేవ చేసి, సైనికుడిగా వృత్తిని పూర్తి చేసుకొని సైనికుడుగా విశ్రాంతి పొందారు. ఈయన తన మానవత్వం తో కులాలకు, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా పంచాయితీ పరిధిలోని గ్రామాలలో వివిధ కారణాలతో మృతి చెందిన వారి పార్థివ దేహాలను స్మశాన వాటికలకు ఉచితంగా తరలించేందుకు వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసియున్నారు. ఇప్పటికే చెన్నే కొత్తపల్లి అలాగే ఇతర పరిసర ప్రాంతాలలో దేవాలయాలు నిర్మించడం ప్రజలను ఆధ్యాత్మికంగా నడిపించడం దేవాలయాలు నిర్మిస్తున్నారు.అదేవిధంగా 2020 వ సంవత్సరంలో వచ్చిన కరోనా సమయంలో చెన్నే కొత్తపల్లి గ్రామ ప్రజలకు కూరగాయలు తో పాటు నిత్యవసర సరుకులను పంపిణీ చేసివున్నారు.నా మీద నమ్మకంతో టీడీపీ అధిష్టానం సర్పంచి అభ్యర్థిగ నన్ను ఎంపిక చెడినందులకు వడ్డే శ్రీనివాసులును పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ ప్రజా సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కు అలాగే సీనియర్ టీడీపీ నాయకులు ఎల్ నారాయణ చౌదరి కి,అలాగే టిడిపి సీనియర్ నాయకులకు కార్యకర్తలు నా తోటి వారికి అందరికీ నా యొక్క ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు ఆయన తెలిపారు. సోమవారం నామినేషన్ వే స్తున్నాను అన్నారు.నేను స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజల తో కలిసి



తన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

నామినేషన్ కార్యక్రమం నుంచి ఇంటికి చేరగానే విషాదం.. గుండెపోటుతో కార్యకర్త మృతి

బొమ్మనహాళ్, నవంబర్ 15 (సీమ వార్త): నామినేషన్ కార్యక్రమానికి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చిన కొద్దిసేపటికే గుండెపోటుతో ఓ కార్యకర్త మృతి చెందిన విషాద ఘటన బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. నేమకల్లు గ్రామానికి చెందిన కురుబ శేఖన్న (48) గ్రామంలో సామాన్య కార్యకర్తగా ఉంటూ అందరితో కలిసిమెలిసి ఉండేవారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన నామినేషన్ కార్యక్రమానికి హాజరైన ఆయన మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఇంటికి తిరిగి చేరుకున్నారు. ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే అకస్మాత్తుగా తీవ్ర గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.వెంటనే మెరుగైన వైద్యం కోసం బళ్లారి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే శేఖన్న మృతి చెందారు. దీంతో ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన నేమకల్లుకు తీసుకువచ్చారు.మృతుడు శేఖన్నకు భార్య, కుమారుడు ఉన్నట్లు బంధువులు తెలిపారు. కుటుంబానికి అండగా ఉన్న వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడంతో భార్య, కుమారుడు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆయన అకాల మరణంతో నేమకల్లు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



సర్పంచ్ సీటు కేటాయించండి అభివృద్ధి చేసి చూపిస్తా

గొల్ల మారనపల్లి రామచంద్రప్ప

అమరాపురం నవంబర్ 15 సీమవార్త మండల పరిధిలోని హేమావతి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేయడానికి ఆశావహుల జాబితాలో టిడిపి యువ నాయకుడు గొల్లమారనపల్లి రామచంద్రప్ప కూడా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మద్దతుతో హేమావతి గ్రామపంచాయతీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆశావహులుగా రేసులో నిలిచినట్లు టిడిపి సీనియర్ నాయకుడు గొల్ల మారనపల్లి రామచంద్రప్ప పేర్కొన్నారు. గతంలో హేమావతి తెలుగుదేశం పార్టీ బలోపేతంలో క్రియాశీలకంగా పనిచేశానని అదేవిధంగా మడకశిర నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడిగా కూడా పని చేశానని తెలిపారు. టిడిపి బలోపేతానికి కృషి చేశానని అదేవిధంగా ప్రజలకు ప్రభుత్వ సేవలందించాలని ఆయన పేర్కొన్నారు.హేమావతి సర్పంచ్ స్థానం ప్రస్తుతం బీసీ జనరల్ కేటగిరి కేటాయించడం ద్వారా తనకు అవకాశం కల్పించాలని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లను కూడా కోరుచున్నట్లు పేర్కొన్నారు. దివంగత ఎన్టీ రామారావు పార్టీ స్థాపించినప్పుడు నుండి టిడిపి పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హేమావతి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సర్పంచ్ బరిలో నిలపాలని స్థానిక నాయకులు కార్యకర్తల సహకారం ద్వారా కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం ఆశీస్సులు నియోజకవర్గ ముఖ్య నేతల మద్దతుతో తమకు అవకాశందక్కుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అవకాశం కల్పిస్తే స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు సహకారంతోపాటు పంచాయతీ ప్రజల అండతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.



టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుని మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ టిడిపి నాయకులు

మడకశిర నవంబర్ 15 సీమ వార్త తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని ఆదివారం సీనియర్ టిడిపి నాయకులు రమేష్, రంగస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న పంచాయితీ ఎన్నికల్లో భాగంగా గెలిచే అభ్యర్థికి సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఎంపిటీసీ అభ్యర్థి ఓడిపోవడం జరిగిందని ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ఆ విధంగా కాకుండా గెలిచే అభ్యర్థికి టికెట్ కేటాయించి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరడం జరిగింది. అయితే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ గ్రామంలో అందరూ ఐకమత్యంతో కృషిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



గ్రామపంచాయతీ ఎన్నికల విధులపై పీఓలు, ఏపీఓలకు శిక్షణ



డి.హీరేహాల్, నవంబర్ 15 (సీమవార్త): గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు--2026 నిర్వహణలో భాగంగా ఆదివారం డి.హీరేహాల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పోలింగ్ అధికారులు (పీఓలు), సహాయ పోలింగ్ అధికారులు (ఏపీఓలకు) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలానికి చెందిన ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఇచ్చారు. రిటర్నింగ్ అధికారి, ఎంపీడీఓ దాసనాయక్, డిప్యూటీ ఎంపీడీఓ యోగానంద ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. ఎన్నికల విధుల నిర్వహణ, పోలింగ్ ప్రక్రియ, బ్యాలెట్ పద్ధతి, ఎన్నికల నియమ నిబంధనలు, పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు.

ఆంజనేయస్వామి పునఃప్రతిష్టాపన.



పెనుకొండ నవంబర్ 15 సీమవార్త. పట్టణంలోని మైన్ బజర్లో నూతనంగా నిర్మించిన దేవాలయంలో ఆదివారం లక్ష్మి కాంతతీర్థర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు, నగరపంచాయితీ చైర్మన్ త్రివేంద్రమూర్తి, బీజేపీ జిల్లా అధ్యక్షులు శేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

టిడిపి నుండి వైసీపీలో భారీగా చేరికలు



మడకశిర నవంబర్ 15 సీమ వార్త నియోజకవర్గం పరిధిలోని గుడిబండ మండలం ముత్తుకూరు పంచాయతీలో టిడిపి నుండి ఆదివారం వైఎస్ఆర్సీపీలోకి భారీగా చేరికలు జరిగాయి. నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి ఎస్.ఎల్. ఈరలక్కప్ప ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్ఆర్సీపీలో చేరిన నాయకులు. గుడిబండ మండలం ముత్తుకూరు గ్రామ పంచాయతీలోని ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటికేపల్లి గ్రామానికి చెందిన దొడ్డ రంగప్ప, మంజునాథ్, రంగనాథ్ మరియు పి.ఎన్. పల్లెం గ్రామానికి చెందిన సిద్ధమూర్తి, తిమ్మప్పలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అదేవిధంగా రచ్చబండ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి కేకే పాలెంకు చెందిన శంకరప్పను ముత్తుకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నానా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు.



పెనుకొండ నవంబర్ 15, సీమవార్త. పట్టణ సమీపంలోని గోనిపేట రహదారి లో ఉన్న నానాదర్గాను ఆదివారం మున్సిపల్ చైర్మన్ త్రివేంద్రమూర్తి, కౌన్సిలర్ హేమాకృష్ణమూర్తి లు సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు సాదర స్వాగతం పలికారు. అనంతరం దర్గాలో ప్రార్థన లు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమం లో కౌన్సిలర్ షౌకత్, ఎంక్యూఏ గ్లోబల్ ట్రస్ట్ అధినేత కలీముల్లా, పీఠాధిపతులు పాల్గొన్నారు.


ఘనంగా పుస్తక ప్రదర్శన



డి.హీరేహాల్, నవంబర్ 15 (సీమవార్త): 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం డి.హీరేహాల్ శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిణి హెచ్. ఉషారాణి మాట్లాడుతూ.. మంచి పుస్తకం మన దగ్గర ఉంటే మంచి మిత్రుడు తోడుగా ఉన్నట్లేనని అన్నారు. పుస్తకాలు మనిషికి విజ్ఞానాన్ని అందించడంతో పాటు చరిత్రను భావితరాలకు పరిచయం చేసే గొప్ప సాధనాలని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లలు పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. ప్రదర్శనలో స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు, కవితలు, కథలు, నవలలు తదితర పుస్తకాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు వివిధ రకాల పుస్తకాలను ఆసక్తిగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి మండలంలో.....మొదటి రోజు సర్పంచి స్థానాలకు 31, వార్డు సభ్యుల స్థానాలకు 28 నామినేషన్లు దాఖలు చేశారు.

-- ఎంపిడిఓ బాలకృష్ణుడు.





చెన్నేకొత్తపల్లి నవంబర్ 25 (సీమ వార్త): గ్రామ పంచాయితీ సర్పంచి అలాగే వార్డు సభ్యుల స్థానాలకు మొదటిరోజైన ఆదివారం చెన్నేకొత్తపల్లి మండలంలో 15 గ్రామ పంచాయితీ పరిధిలో సర్పంచి స్థానాలకు 31 మంది అభ్యర్థులు సర్పంచి స్థానాలకు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.అలాగే వార్డు సభ్యుల స్థానాలకు 28 మంది అభ్యర్థులు నామినేషన్ లను దాఖలు చేశారని ఎంపిడిఓ బాలకృష్ణుడు తెలియచేశారు. గ్రామ పంచాయితీల వారీగా బసంపల్లి గ్రామ పంచాయితీలో సర్పంచి స్థానాలకు 2, వార్డు సభ్యులు స్థానాలకు 10 మంది, చెన్నేకొత్తపల్లి గ్రామ పంచాయితీలో కేవలం ఒక వార్డు కు మాత్రమే నామినేషన్ దాఖలయ్యింది.గాంగినేపల్లి పంచాయితీలో సర్పంచి స్థానానికి 4 రు, వార్డు సభ్యుల స్థానాలకు 8 మంది నామినేషన్లు వేశారు.గాంగినేపల్లి తాండా, సర్పంచి పదవులకు 3, కనుముక్కల పంచాయితీలో సర్పంచి పదవులకు 8,అలాగే వార్డు సభ్యులకు 6 , అలాగే ముస్తికోవెల కేవలం సర్పంచి స్థానానికి ఒక్కరూ మాత్రమే నామినేషన్ వేశారు.నాగసముద్రం సర్పంచి పదవికి ఒక్కరూ మాత్రమే నామినేషన్ వేశారు.అలాగే న్యాస్ పంచాయితీలో సర్పంచి పదవులకు 2, అలాగే ఒబులంపల్లి పంచాయితీలో సర్పంచి పదవులకు 3, పు లేటిపల్లి పంచాయితీలో సర్పంచి పదవులకు 3, అలాగే ప్యాధిండి పంచాయితీలో సర్పంచి స్థానానికి 2, అలాగే వెల్దుర్తి పంచాయితీలో సర్పంచి స్థానానికి 1 అలాగే వార్డు సభ్యుల స్థానాలకు 3, అలాగే వెంకటంపల్లి పంచాయితీలో సర్పంచి స్థానానికి 1 రు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని ఎంపిడిఓ తెలియ చేసారు.

పార్థసారథిరెడ్డిని సన్మానించిన అయ్యప్ప స్వాములు

భవిష్యత్తు మీదేనన్న అయ్యప్ప స్వాములు



సోమందేపల్లి నవంబర్ 15 సీమ వార్త సోమందేపల్లి లోని బిజెపి యువ నాయకులు ఎస్ ఆర్ పార్థసారథిరెడ్డి కార్యాలయంలో ఆదివారం పార్థ సారథి రెడ్డి ని అయ్యప్ప స్వాములు కలిశారు. ఈ సందర్భంగా పలు శ్లోకాలతో పార్థని దీవించి సన్మానం చేశారు.అయ్యప్ప స్వామి గుడిలో 5 సం" గా 41 రోజులు బీజేపీ యువ నాయకులు ఎస్ ఆర్ పార్థసారథిరెడ్డి అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్నారు. అయ్యప్ప స్వామి తల్లిదండ్రులు శివ పార్వతుల ఆశీస్సులు మీ పై ఉంటాయని ఆశీర్వదిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బొమ్మనహాల్‌లో పంచాయతీ ఎన్నికల నామినేషన్లకు భారీ స్పందన







ఐదు కేంద్రాల్లో అభ్యర్థులు, కార్యకర్తలు, అభిమానుల సందడి

మొదటిరోజు ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ.. 31 సర్పంచ్, 39 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలు

బొమ్మనహాల్, నవంబర్ 15 (సీమ వార్త): బొమ్మనహాల్ మండలంలో రెండో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదటిరోజు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. మండలంలోని ఐదు నామినేషన్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అభ్యర్థులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులు, గ్రామ ప్రజలు కేంద్రాల వద్దకు చేరుకోవడంతో సందడి నెలకొంది.తమ అభిమాన అభ్యర్థులకు మద్దతుగా కార్యకర్తలు, అనుచరులు నామినేషన్ కేంద్రాల వద్దకు చేరుకుని ఉత్సాహం ప్రదర్శించారు. దీంతో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సర్పంచ్ పదవులతో పాటు వార్డు సభ్యుల స్థానాల్లో పోటీ చేసేందుకు పలువురు అభ్యర్థులు ఆసక్తి చూపుతూ నామినేషన్లు దాఖలు చేశారు.మండలవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఐదు నామినేషన్ కేంద్రాల్లో మొదటిరోజు మొత్తం 31 మంది సర్పంచ్ అభ్యర్థులు, 39 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో విజయభాస్కర్ వెల్లడించారు.

పోలీసుల పటిష్ట బందోబస్తు

నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఐదు నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్సై నబీ రసూల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించారు. అభ్యర్థులు, వారి మద్దతుదారులు నామినేషన్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ పాటించేలా చర్యలు తీసుకున్నారు.ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొదటిరోజు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అధికారులు, పోలీసుల సమన్వయంతో ఐదు కేంద్రాల్లోనూ నామినేషన్ల స్వీకరణ సజావుగా సాగింది.

పరిటాల శ్రీరామ్ ను సన్మానించిన మడకశిర జడ్పిటిసి గుండుమల చంద్రప్ప



మడకశిర నవంబర్ 15 సీమ వార్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లచెరువు జడ్పిటిసి పరిటాల శ్రీరామ్ ను ఆదివారం మడకశిర మండల జడ్పిటిసి గుండుమల చంద్రప్ప మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన జడ్పిటిసి గుండుమల చంద్రప్ప ఆదివారం పరిటాల శ్రీరామను కలవడం జరిగింది. ఈ సందర్భంగా కుంకుటి వక్కలుగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. టిఎన్టియుసి తాలూకా అధ్యక్షుడు కోతులగుట్ట లోకేష్. టిడిపి నాయకులు అభిమానులు ఉన్నారు.

సోసలె వ్యాసరాయ మఠంలో వైభవంగా ఆంజనేయస్వామి పునఃప్రతిష్ఠాపన మహోత్సవం

స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు



లేపాక్షి నవంబర్ 15 సీమ వార్త : పట్టణంలోని ప్రసిద్ధ సోసలె వ్యాసరాయ మఠంలో శ్రీ ఆంజనేయస్వామి పునఃప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిపారవశ్యంతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ విద్యాశ్రీష స్వామీజీ వారి దివ్య హస్తాలతో నిర్వహించిన ప్రతిష్ఠాపన కార్యక్రమం వేదమంత్రోచ్ఛారణలు, ప్రత్యేక పూజల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, అడ్వకేట్, లేపాక్షి శ్రీ వీరభద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. మఠానికి చేరుకున్న ఆయన శ్రీ ఆంజనేయస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ విద్యాశ్రీష స్వామీజీ వారి ఆశీస్సులు పొందారు. హిందూ ధార్మిక సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంలో ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భక్తుల రాకతో సోసలె వ్యాసరాయ మఠం ప్రాంగణం ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది.

శాఖా గ్రంథాలయము - 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో రెండవ రోజు - పుస్తక ప్రదర్శన ఏర్పాటు.



చిలమత్తూరు నవంబర్ 15 సీమ వార్త చిలమత్తూరు శాఖా గ్రంథాలయము నందు ఈరోజు 15-11-2026 వ తేదీన 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగినది. ముఖ్య అథిదిగా ప్రైవేట్ లెక్చరర్ సోమశేఖర్ గారు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో - ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి మాట తో పుస్తక విలువను పుస్తక అవశ్యకతను గురించి తెలుపుతూ - పుస్తకం ఒక మంచి నేస్తం అని పుస్తకాలు చదివే అలవాటు చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని నేటి చరిత్ర భావితారాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం,అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలోవెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని ఈసందర్భంగా విధ్యార్థిని, విధ్యార్థుల కు తెలియజేయడమైనది ఈపుస్తక ప్రదర్శన లో స్వాతంత్ర్యసమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి వినోదానికి సంబంధించిన పుస్తకాలు,అధ్యాత్మిక పుస్తకాలు,కవితలు-కథల పుస్తకాలు, నవలలు మొదలగు పుస్తకాలను ప్రదర్శించడం జరిగినది ఈకార్యక్రమంలో ప్రైవేట్ లెక్చరర్ సోమశేఖర్ గారు గ్రంథాలయ అధికారి ఆర్. మల్లికార్జున, గ్రంథాలయ పాఠకులు గంగాధర్. శివ. నరేంద్ర. సొసైటీ మల్లికార్జున .పాఠశాల విధ్యార్థిని, విధ్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ



రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల విధులకు హాజరయ్యే పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం బొమ్మనహాళ్ మండలంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు పీఓలు, ఏపీఓలకు ఎన్నికల విధులు, పోలింగ్ ప్రక్రియ, బ్యాలెట్ నిర్వహణ, ఓటింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల నిబంధనల అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సుమారు 200 మంది ఎన్నికల సిబ్బంది హాజరైనట్లు ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు.

పరిటాల శ్రీరామ్ ను కలిసిన గుడిబండ జడ్పిటిసి

మడకశిర నవంబర్ 15 సీమ వార్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, నల్లచెరువు జడ్పిటిసి పరిటాల శ్రీరామ్ ను ఆదివారం గుడిబండ జడ్పిటిసి కేఎన్ పల్లి సురేష్ లక్ష్మి దేవమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం జెడ్పిటిసిలు పరిటాల శ్రీరామ్ను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది దానిలోని భాగంగానే నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం జడ్పిటిసి సురేష్ లక్ష్మి దేవమ్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.

ఈ నెల 17 నుంచి అంతర్ డిగ్రీ కళాశాలల మహిళల క్రీడా పోటీలు

గుంతకల్ నవంబర్ 15 సీమా వార్త గుంతకల్ శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి మైదానములో ఈ నెల 17 మంగళవారం నుంచి రెండు రోజులు పాటు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనుబంధ అంతర్ కళాశాలల మహిళల క్రీడా పోటీలు జరగనున్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, భాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, టేబుల్ టెన్నిస్ పోటీలలో క్రీడాకారులు తలపడతారని ఆయన తెలిపారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్.జ్యోతి కుమార్,యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఈ.రమేష్ బాబు, కరస్పాండెంట్ కేసీ హరికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడలను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

జడ్పీ చైర్మన్ అభ్యర్థిని కలిసిన చిలమత్తూరు జెడ్పిటిసి రంగారెడ్డి



చిలమత్తూరు నవంబర్ 15 సీమ వార్త జడ్పిటిసి రంగారెడ్డిని సన్మానించిన జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు.. పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ సత్య సాయి జిల్లా జడ్పి చైర్మన్ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ ను చిలమత్తూరు మండల జడ్పిటిసి రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆప్యాయంగా పలకరించిన శ్రీరామ్ జరిగిన ఎన్నికల్లో పాటు ప్రజల మద్దతుపై ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం జడ్పిటిసి రంగారెడ్డి నీ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్.రాజు ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా ప్రస్తుతం రంగారెడ్డి జడ్పిటిసిగా విజయం సాధించడం టిడిపి ప్రభుత్వంలో పార్టీ కోసం కృషిచేసిన ప్రతి వ్యక్తికి న్యాయం జరుగుతుందన్నారు. చిలమత్తూరు లో అత్యధిక మెజార్టీతో గెలిచిన జడ్పిటిసిను తమ నాయకత్వానికి బలం చేకూర్చాలని పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో పార్టీ కోసం నిరంతరం కృషి చేయడమే కాకుండా ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించి పార్టీ ఆదేశారము పనిచేస్తామని జడ్పిటిసి రంగారెడ్డి తెలిపారు..

పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ కోసం నాలుగు కేంద్రాలు ఏర్పాటు..... ఎంపీడీవో రామకృష్ణ...



గాండ్లపెంట నవంబర్ 15 సీమ వార్త.... రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కదిరి డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో 14 సర్పంచ్ లకు, 132 వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కోసం నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గాండ్లపెంట, మద్ది వారి గొంది, మలమీదపల్లి పంచాయతీల నామినేషన్ల ను మండల ఇంజనీరింగ్ అధికారి రెడ్డి వరప్రసాద్ మండల కేంద్రంలోని వెలుగు(ఐకెపి) కార్యాలయంలో,చామలగొంది, జి. పెద్ద తండా, వేపరాల, కురుమామిడి, పంచాయతీల నామినేషన్లను మండల వ్యవసాయ అధికారి ఎస్ .షాదాబ్ కురుమామిడి గ్రామ సచివాలయంలో, గొడ్డు వెలగల, కటారుపల్లి, టి.పెద్ద తాండా, తుమ్మల బైలు పంచాయతీల నామినేషన్లను మండల విద్యాశాఖ అధికారి -1 కృష్ణా నాయక్ కటారుపల్లి గ్రామ సచివాలయంలో, సోమయాజులపల్లి, జీనులకుంట, తూపల్లి పంచాయతీల నామినేషన్ లను మండల విద్యాశాఖ అధికారి-2 శ్రీనివాసులు సోమయాజులపల్లి సచివాలయంలో స్వీకరిస్తారు. అదేవిధంగా నవంబర్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది.19,20 తేదీలలో నామినేషన్ల స్వీకరణ, 21న పరిశీలన, 22,23 తేదీలలో నామినేషన్ తిరస్కరణకు గురైన నామినేషన్ల పై ఆర్డీవో విచారణ నిర్వహిస్తారు. 24 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. అదే రోజు అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.

ఉమ్మడి జిల్లా అండర్-14 జట్టుకు ఎంపికైన పెనుకొండ విద్యార్థి.





పెనుకొండ, నవంబర్ 15 సీమవార్త.ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయిలో ఆదివారం నిర్వహించిన అండర్-14 క్రికెట్ ఎంపిక పోటీలలో పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి (అశ్వక్ లధిమ్) తన అద్భుతమైన బౌలింగ్ ప్రతిభతో రాణించి ఉమ్మడి అనంతపురం జిల్లా అండర్-14 జట్టులో చోటు దక్కించుకున్నారు. పట్టణంలోని కుమ్మరదొడ్డి ప్రాంతానికి చెందిన అశ్వక్ లధిమ్, ఎంపిక పోటీలలో కట్టుదిట్టమైన బౌలింగ్‌తో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించారు. నవంబర్ 21న శ్రీకాకుళంలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ టోర్నమెంట్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు తరఫున అశ్వక్ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఉమ్మడి అనంతపురం జిల్లా అండర్-14 జట్టుకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుల ప్రోత్సాహానికి సహకారం అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థికి మెళకువలు నేర్పిన పాఠశాల పీఈటి (నాగభూషణ్)మరియు క్రికెట్ కోచ్ (ముదాసిర్), పాఠశాల ఉపాధ్యాయ బృందం అశ్వక్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలోనూ మెరుగైన ప్రదర్శన కనబరిచి ఆంధ్ర రాష్ట్ర జట్టు తరపున ఆడాలని ఆకాంక్షించారు.

శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ని మర్యాదపూర్వకంగా కలిసిన గుత్తి మండల టీడీపీ పార్టీ ఎంపీటీసీలు



గుంతకల్ నవంబర్ 15 సీమా వార్త గుంతకల్లు పట్టణం ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గారిని మరియు వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాల వేసి సత్కరించిన గుత్తి మండల ఎంపీపీ మరియు ఎంపీటీసీలు ఈనెల 19-11-2026 తేదిన జరుగుతున్న ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించడం జరిగినది ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, గుత్తి 22వ వార్డ్ కౌన్సిలర్ చికెన్ శీనా యాదవ్, గుత్తి 21వ వార్డ్ కౌన్సిలర్ రవి తేజ, గుత్తి మండల అధ్యక్షుడు లక్ష్మి రంగయ్య యాదవ్, జక్కల చెరువు ఎంపీటీసీ నంద్యాల జయలక్ష్మి భర్త నంద్యాల రంగారెడ్డి,ధర్మపురం ఎంపీటీసీ శ్రీనివాసులు చౌదరి,ఊబిచర్ల ఎంపీటీసీ రామచంద్ర, కొత్తపేట ఎంపీటీసీ సూర్యనారాయణ, తొండపాడు డీలర్ దేగ మద్దిలేటి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు కావడం జరిగింది.

పుస్తక ప్రదర్శన విద్యార్థులకు ఎంతో ఉపయోగం.

.... గ్రంథాలయ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో వారోత్సవాలు.



గోరంట్ల నవంబర్ 15 సీమ వార్త గోరంట్ల శాఖా గ్రంథాలయము లో ఆదివారం 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీ వెంకటరమణ వారి విచ్చేసి ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు వారు మాట్లాడుతూ పుస్తక పఠనం విద్యార్థులలో విజ్ఞాన పరిధిని విస్తరించడంతోపాటు సృజనాత్మక ఆలోచన శక్తిని క్రమశిక్షణను వ్యక్తిత్వ వికాసానికి పెంపొందిస్తుందని పేర్కొన్నారు ఈపుస్తక ప్రదర్శన లో స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి వినోదానికి సంబంధించిన పుస్తకాలు,అధ్యాత్మిక పుస్తకాలు,కథల పుస్తకాలు, నవలలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు మొదలగు తదితర పుస్తకాలను ప్రదర్శించడం జరిగినది ఈ పుస్తక ప్రదర్శన లో భాగంగా విద్యార్థులకు పద్య పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది ఈకార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆదినారాయణ కార్యదర్శి, శ్రీనివాస గుప్తా కమిటీ మెంబర్లు భాష సాహెబ్,రమేష్ బాబు లక్ష్మీనారాయణ గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నవంబర్ 17న లేపాక్షి ఆలయానికి శ్రీ విద్యాశ్రీష స్వామీజీ రాక



లేపాక్షి నవంబర్ 15 సీమ వార్త : ప్రపంచ ప్రసిద్ధి చెందిన చారిత్రక లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రస్వామి ఆలయానికి నవంబర్ 17వ తేదీన సోసలె వ్యాసరాయ మఠానికి చెందిన శ్రీ శ్రీ విద్యా శ్రీష స్వామీజీ విచ్చేయనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా పరిగి వేణుగోపాలరావు మాట్లాడుతూ.. స్వామీజీ లేపాక్షి ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో ఆలయ కమిటీ తరఫున అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనలు, సలహాల మేరకు ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ఈరోజు పెనుకొండలో నిర్వహించిన శ్రీ ఆంజనేయస్వామి పునఃప్రతిష్ఠాపన మహోత్సవంలో కూడా స్వామీజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, అడ్వకేట్, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు హాజరయ్యారు. స్వామీజీ లేపాక్షి పర్యటన సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు కోరారు.

ఆంజనేయస్వామి ఆలయంలో భారీ చోరీ..

- సీసీ కెమెరాలు కత్తిరించి దుండగుల చోరీ.



హిందూపురం: నవంబర్ 15 సీమ వార్త. గ్రామ నడిబొడ్డున ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ జరగడం సడ్లపల్లిలో తీవ్ర కలకలం రేపింది. గుర్తుతెలియని దుండగులు పక్కా ప్రణాళికతో ఆలయంలోకి చొరబడి హుండీని పగలగొట్టి భక్తులు సమర్పించిన కానుకలను అపహరించుకెళ్లారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ముందుగా దుండగులు ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తొలగించి ఆలయంలోకి ప్రవేశించి చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. హుండీని పగలగొట్టి అందులో ఉన్న నగదును దోచుకెళ్లడంతో పాటు ఆలయంలోని పలు వస్తువులను ధ్వంసం చేశారు. హుండీలో సుమారు రూ.80 వేల వరకు నగదు ఉండవచ్చని గ్రామస్తులు అంచనా . గ్రామ నడిబొడ్డున, నిత్యం భక్తుల రాకపోకలు ఉండే ఆలయంలోనే దుండగులు చోరీకి పాల్పడటం స్థానికులను విస్మయానికి గురి చేస్తోంది. ఆలయంలో విధ్వంసం సృష్టించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో భద్రతపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీసీ కెమెరాలను సైతం తొలగించి చోరీకి పాల్పడటంతో దుండగులు ముందస్తు ప్రణాళికతోనే పట్టణ శివారు ఆలయాలలో చోరీలకు పాల్పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ పెంచి దేవాలయాలు, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

శుభ కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర నవంబర్ 15 సీమ వార్త నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టిడిపి రాష్ట్ర కార్యదర్శి, డాక్టర్ శ్రీనివాస్ మూర్తి. నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం జరిగిన పలు వివాహ మహోత్సవాలకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టిడిపి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. గుడిబండ మండల పరిధిలోని కే ఎన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ వివాహం కర్ణాటక రాష్ట్రం సిరా పట్టణంలోని అన్నపూర్ణేశ్వరి చౌటరిలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన వివిధ శుభ కార్యక్రమాల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పోతుకుంట సర్పంచ్ బరిలో టీడీపీ అభ్యర్థి తలారి వెంకటలక్ష్మి.

తొలిరోజే భారీ ఉత్సాహంతో నామినేషన్ దాఖలు.

అభ్యర్థికి మద్దతుగా హాజరైన బీజేపీ పోతుకుంట ఎంపీటీసీ అంగజాల రాజు.



ధర్మవరం నవంబర్ 15 సీమ వార్త :శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం పోతుకుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోరుకు తెలుగుదేశం పార్టీ తరఫున తలారి వెంకటలక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన తొలిరోజే సర్పంచ్ అభ్యర్థిగా ఆమె ధర్మవరం ఎంపీడీవో కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు.ఎన్నికల తొలి రోజే నామినేషన్ దాఖలు చేయడంతో పోతుకుంట గ్రామంలో రాజకీయ సందడి మొదలైంది.ఈ సందర్భంగా పోతుకుంట బీజేపీ ఎంపీటీసీ అంగజాల రాజు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని తలారి వెంకటలక్ష్మికి మద్దతు తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తొలి రోజే నామినేషన్ దాఖలు కావడంతో పోతుకుంటలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. రానున్న రోజుల్లో గ్రామంలో రాజకీయ సమీకరణాలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయి.ఈ కార్యక్రమంలో రవి,రాము, నారాయణస్వామి, మారుతి,తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సర్పంచ్ అభ్యర్థికి మద్దతు ఉంటుందన్న పటాకేల్

- క్షత్రియ కులస్థులు



సోమందేపల్లి నవంబర్ 15 సీమ వార్త సోమందేపల్లి మేజర్ సర్పంచ్ సిసి హరికి సంపూర్ణ మద్దతు ఉంటుందని సమాజ్(పటాకేల్ – క్షత్రియ కులస్తులు) తెలిపారు.స్థానిక ఎన్నికలలో బాగంగా సోమందేపల్లి మేజర్ పంచాయితీ కూటమి అభ్యర్థి అయినటువంటి సిసి హరికి ఎస్ ఎస్ కే సమాజ్ సంఘం సభ్యులు తమ కులదైవం అయినటువంటి అంబా భవాని దేవస్థానప్రాంగణంలోమర్యాదపూర్వకంగా ఆహ్వానించి పూలమాలలు వేసిశాలువా కప్పి సన్మానించారు. అభివృద్ధి ప్రజల సంక్షేమం హరి ద్వారా అభివృద్ధి చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు.జరగబోయే పంచాయతీ ఎన్నికలలో మా మద్దతు మీకే అని మీ వెంట ఉండి మిమ్మల్ని బలోపేతం చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని సోమందేపల్లిఅభివృద్ధిలోపాలుపంచుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ ప్రకాష్, వినయ్, అరవింద్, వెంకోబా, వెంకటేష్, మహేష్, సురేష్, అమ్మన్న, మోహన్, వెంకటేష్, మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల క్రీడా పోటీలు ప్రారంభం

జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్ రాజు.

ధర్మవరం రూరల్ నవంబర్ 15 సీమ వార్త : శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రపంచ దివ్యాంగునుల దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ వారి ఆదేశాల మేరకుల జిల్లాస్థాయి పారాస్పోర్ట్స్ 6 విభాగాల్లో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ ధర్మవరం స్కూల్ గ్రౌండ్ నందు నవంబర్ 15వ తేదీన 1 ఎంపికలు నిర్వహించడం జరిగినది అని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి కిషోర్రాజ్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా..డా పి. పుల్లన్న సమగ్ర శిక్షణ కోఆర్డినేటర్ టెక్నికల్ కమిటీ పార స్పోర్ట్స్ ఎన్.శ్రీనివాసులు అలాగే జి .శివప్ప హాజరు కావడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుండి దివ్యాంగుల క్రీడాకారులు దాదాపుగా 60 మంది ఈ ఎంపికలకు హాజరవ్వడం జరిగినది అని తెలిపారు. ఈ ఎంపికల్లో ఉత్తీర్ణత అయిన జిల్లా క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఎంపికలలో జిల్లా క్రీడాపాధికార సంస్థ కోచులు హసేన్, ఓం ప్రకాష్, ప్రతాప్, శబరిగిరి, డీఎస్ ఏ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతాం



మడకశిర నవంబర్ 15 సీమ వార్త నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ మడకశిర డిపో సర్వసభ్య సమావేశం ఆదివారం పట్టణంలో నిర్వహించారు.మడకశిర డిపో కమిటీ ఆధ్వర్యంలో మడకశిర డిపో సి.సి.ఎస్ డెలిగేట్ టి.ఎల్.కాంతం అధ్యక్షతన స్థానిక మార్కెట్ యార్డ్ నందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ మడకశిర డిపో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి విశిష్టాధితులుగా ఎన్ఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం చెన్నారెడ్డి హాజరవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ కార్యదర్శి శ్రీ రామ్ నాయక్ , రీజినల్ కార్యదర్శి టీ. షబ్బీర పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరములుగా ఎన్ఎంయు సిసిఎస్ పాలకమండలి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని కొనియాడారు. ఈ సమావేశమునందు మడకశిర డిపో నందు సిసిఎస్ అభ్యర్థిగా మడకశిర సిస్టం సూపరవైజర్ కె.ఆర్.గంగాధర్ ని అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో, యూనియన్ నాయకులు కరీ అన్న, జయసింహ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పోరాడుతున్న మహిళకు ఆరా ఇగ్నైట్స్ ట్రస్ట్ చేయూత

--ఆరు నెలలకు ఉచితంగా మందులు, వైద్య పరీక్షలు.. రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత




కళ్యాణదుర్గం, నవంబర్ 15 సీమవార్త ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ మానవత్వానికి చిరునామాగా ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలందిస్తోంది. పట్టణంలోని మారేంపల్లి ప్రాంతానికి చెందిన లక్ష్మి అనే మహిళ అరుదైన ఆటో ఇమ్యూన్ వ్యాధి అయిన సిస్టమిక్ లూపస్ ఎరిథిమాటోసస్ (ల్యూజు)తో పాటు గ్రేడ్-3 లూపస్ నెఫ్రైటిస్‌తో బాధపడుతోంది. ఈ వ్యాధి కారణంగా మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం పడుతుండగా, ప్రతినెలా మందులు, రక్త పరీక్షలకు సుమారు రూ.30 వేల వరకు ఖర్చవుతోంది. లక్ష్మి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించిన ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్ గత ఆరు నెలలుగా ప్రతినెలా అవసరమైన మందులు, రక్త పరీక్షలను ఉచితంగా అందిస్తోంది. ఈ సహాయాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని ట్రస్ట్ సభ్యులు భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో ట్రస్ట్ సభ్యులు లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. లక్ష్మి త్వరగా కోలుకుని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ లోకేష్, కో-చైర్మన్ డాక్టర్ రాజేష్, జనరల్ సెక్రటరీ డాక్టర్ సాయి శరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా శ్రీకాంత్ నాయుడు, అదనపు కార్యదర్శి సాయిరాం, ట్రెజరర్ రమేష్, సభ్యులు నరహరి, సందీప్, ఉమారెడ్డి పాల్గొన్నారు.

కరావు లపల్లి తాండ కు చెందిన....15 కుటుంబాలు బిజెపిలో చేరిక.

... పార్టీ కండువా వేసి ఆహ్వానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్.

.... గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చేరికలు.



గోరంట్ల నవంబర్ 15 సీమ వార్త వైసిపి నుండి పలువురు కరావులపల్లి తండా యువకులు బిజెపిలో చేరిక.శ్రీ సత్య సాయి జిల్లా పార్టీ కార్యాలయంలో శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రటరీ రామంజి నాయక్ చౌరవతో , వైయస్ఆర్సీపీ పార్టీనుండి గోరంట్ల మండలం కరావులపల్లి తండా నుండి 15 కుటుంబాలు యువకులు పెద్ద ఎత్తున బిజెపి పార్టీలోకి చేయడం జరిగింది వీరికి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు యువకులు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వానికి దేశంలో జరుగుతున్న అభివృద్ధి ఆకర్షితులై ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరామని తెలిపారు పార్టీలో చేరిన వారి పేర్లు హేమ సుందర్ నాయక్,, వి, హేమ సుందర్ నాయక్, ఉమేష్ నాయక్, శరత్ కుమార్, వెంకటేష్, బాలాజీ కిరణ్ నగేష్,వినోద్,లోకేష్,సోమేశ్, కార్తీక్,మోహన్ ప్రేమ్ కుమార్, పవన్ కళ్యాణ్ తదితరులు బీజేపీ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేదర శ్రీనివాసులు, పూల గంగాధర్, వెంకటాచలం,శంకర, నరసింహులు

సర్పంచ్ గా పోటీలో ఉన్నా..ఆశీర్వదించండి

టీ.డీ.రఘునాథరెడ్డిలి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ముమ్మర ప్రచారం

పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అభ్యర్థి హామీ

ఆప్యాయంగా పలకరించిన ఓటర్లు..భారీగా సానుకూల స్పందన





నల్లమాడ:నవంబర్ 15 (సీమ వార్త): నల్లమాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఎన్నికల బరిలో నిలిచిన టీ.డీ. రఘునాథరెడ్డి ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని ప్రతి ఓటరును ఆప్యాయంగా అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చెరువు వాండ్లపల్లి,కొత్తపల్లి, నల్లమాడ ఎస్సీ కాలనీలో ఆయన విస్తృతంగా పర్యటించారు.ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పేరుపేరునా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తాను ఎన్నికల్లో పోటీ చేయడం పదవి కోసం కాదని, ప్రజలకు మరింత చేరువగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామి కావాలనే ఉద్దేశంతోనే ప్రజాక్షేత్రంలోకి వచ్చానని వివరించారు. సర్పంచ్‌గా తనకు అవకాశం కల్పిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ముఖ్యంగా చెరువు వాండ్లపల్లి,కొత్తపల్లి గ్రామాల పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామాల్లో రహదారులు,పారిశుద్ధ్యం, తాగునీరు తదితర ప్రజా అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానన్నారు. ప్రజలు తనపై ఉంచే నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని,ప్రతి ఒక్కరి అభిప్రాయానికి విలువనిస్తూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాగా,టీడీ రఘునాథరెడ్డి కుటుంబానికి నల్లమాడ ప్రజలతో కొన్ని దశాబ్దాలుగా సత్సంబంధాలు ఉండటంతో ప్రచారంలో పలువురు ఓటర్లు ఆప్యాయంగా పలకరించారు.ఆయన కుటుంబం గత ఎనిమిదేళ్లుగా సుమారు రూ.30 లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజలకు ఉచితంగా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్న విషయాన్ని పలువురు గుర్తుచేసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కుటుంబం నుంచి అభ్యర్థిగా రావడం పట్ల కొందరు సానుకూలంగా స్పందించారు. ప్రచార సమయంలో తమ మద్దతు ఉంటుందని,ఓటు వేస్తామని పలువురు భరోసా ఇచ్చారు..ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో అండగా నిలవడం తనకు ఎంతో ముఖ్యమని టీడీ రఘునాథరెడ్డి పేర్కొన్నారు. తనను నమ్మి ఎన్నికల బరిలోకి దిగేలా ప్రోత్సహించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని,సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే నల్లమాడ పంచాయతీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్వరలో మంచి రోజులు వస్తాయి....కలిసికట్టుగా పనిచేయండి.

.... పురంలో పార్టీ శ్రేణులకు సూచించిన... కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.



హిందూపురం: నవంబర్ 15 సీమ వార్త. హిందూపురం పట్టణంలో ఓ వివాహ కార్యక్రమానికి పాల్గొన్న ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అనంతరం హిందూపురం సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికంగా వైఎస్ఆర్సిపి పార్టీ స్థితిగతుల పాటు ఇటీవల జరిగిన మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పరిస్థితుల గురించి వాకబు చేశారు. త్వరలోనే మంచి రోజులు వస్తున్నాయి అందరూ కలిసికట్టుగా పార్టీకోసం పనిచేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు.ఈ సందర్భంగా కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ని మర్యాద పూర్వకంగా 18 వ వార్డు కౌన్సిలర్ డిష్ చాంద్, జవీ సాదిక్, నాగభూషణ రెడ్డి, వైసిపి కన్వీనర్ మహబూబ్ భాషా, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిటాల శ్రీరామ్‌తో ఆనంద్ కుమార్ చంద్రకళ దంపతుల భేటీ.. ఘనంగా సన్మానించిన జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు



లేపాక్షి (సీమ వార్త) నవంబర్ 15 : లేపాక్షి మండలంలో అత్యధిక మెజార్టీతో జెడ్పీటీసీగా విజయం సాధించిన ఎం. చంద్రకళకు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకత్వం నుంచి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ నేపథ్యంలో పుట్టపర్తిలోని టీడీపీ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా జెడ్పీ చైర్మన్ అభ్యర్థి పరిటాల శ్రీరామ్‌ను చంద్రకళ, ఆమె భర్త ఆనంద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ వారిని అభినందిస్తూ, ఎన్నికల్లో సాధించిన ఘన విజయానికి గల కారణాలు, ప్రజల నుంచి లభించిన ఆదరణ, లేపాక్షి మండలంలో పార్టీ పరిస్థితులపై వారితో చర్చించారు. అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు చంద్రకళ, ఆనంద్ కుమార్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుందని, బీసీ వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. లేపాక్షిలో చంద్రకళ సాధించిన భారీ విజయం పార్టీకి మరింత ఉత్సాహాన్ని అందించిందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండల అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ చంద్రకళ, ఆనంద్ కుమార్ మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో, పార్టీ నాయకత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో మరింత బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, లేపాక్షి మండల అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తామని పేర్కొన్నారు.

లేపాక్షి క్షేత్రానికి ప్రేజావర్ స్వామీజీ రాక..

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగత ఏర్పాట్లు....

నవంబర్ 18న సాయంత్రం 5 గంటలకు స్వామీజీ పర్యటన...



లేపాక్షి నవంబర్ 15 సీమ వార్త : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చారిత్రక లేపాక్షి పుణ్యక్షేత్రానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ ప్రేజావర్ స్వామీజీ నవంబర్ 18వ తేదీ బుధవారం విచ్చేయనున్నారు. అయోధ్య శ్రీరామ మందిర ప్రాణప్రతిష్ఠ చేసిన స్వామీజీ సాయంత్రం 5 గంటలకు లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రస్వామి పాపనేశ్వర్ ఆలయాన్ని సందర్శించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు వెల్లడించారు. స్వామీజీ పర్యటనను పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నారు. హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాలు సలహాల మేరకు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా పరిగి వేణుగోపాలరావు మాట్లాడుతూ.. ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టత కలిగిన ప్రేజావర్ స్వామీజీ లేపాక్షి క్షేత్రాన్ని సందర్శించడం ఈ ప్రాంత ప్రజలకు, భక్తులకు సంతోషకరమైన విషయమన్నారు. ఆలయ ప్రాచీన చరిత్ర, అద్భుతమైన శిల్పకళా సంపద, ఆధ్యాత్మిక విశిష్టతను స్వామీజీకి వివరించనున్నట్లు తెలిపారు. స్వామీజీ రాక సందర్భంగా ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ అరుదైన ఆధ్యాత్మిక ఘట్టంలో భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామీజీ ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు కోరారు.

పుస్తక ప్రదర్శనకు చక్కటి స్పందన



పులివెందుల నవంబర్ 15 (సీమ వార్త): స్థానిక గ్రంథాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి చక్కటి స్పందన లభించింది. 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా రెండవ రోజు గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ రకాల పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు కు సంబంధించిన పుస్తకాలు ను ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి, లైబ్రరీ హెల్పర్ లక్ష్మీ నరసమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

మావటూరు సర్పంచ్ బరిలో టీడీపీ అభ్యర్థి ఉప్పర ప్రమీలమ్మ



పెనుకొండ నవంబర్ 15 సీమ వార్త : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం మావటూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ తరుపున టీడీపీ నాయకులు ఉప్పర గోపాల్ వదిన ఉప్పర ప్రమీలమ్మను సర్పంచ్ అభ్యర్థి గా ఆదివారం పార్టీ నాయకులు ప్రకటించారు.ఈ సంర్భంగా గ్రామంలో రాజకీయ సందడి మొదలైంది. పంచాయితీ లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. రానున్న రోజుల్లో గ్రామంలో రాజకీయ సమీకరణాలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయి.కార్యక్రమం లో జడ్పీటీసీ యశోదకేశవయ్య, ఎంపీపీ దండుమమత ఈశ్వరప్రసాద్,సీనియర్ నాయకులు నారాయణస్వామి, కురుబవాండ్లపల్లి సోమశేఖర్, గొందిపల్లి సూర్య నారాయణరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును కలిసిన ఆగలి జడ్పిటిసి ప్రమీల నరసింహమూర్తి



మడకశిర నవంబర్ 15 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని ఆగలి జడ్పిటిసి ప్రమీల నరసింహమూర్తి ఆదివారం సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే ఎంఎస్ రాజును కలిశారు. పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ధర్మవరం ఇంచార్జ్ నల్లచెరువు జడ్పిటిసి పరిటాల శ్రీరామ్ తో కలిసి జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజును కలిశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 3800 ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందిన జడ్పిటిసి ప్రమీల నరసింహమూర్తి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.

వైసీపీ సర్పంచ్ అభ్యర్థి డిసి. అశోక్ ను సన్మానించిన ముస్లింలు

సోమందేపల్లి నవంబర్ 15 సీమ వార్త సర్పంచ్ అభ్యర్థులకు పలు కులస్థులు అభిమానులు సన్మానాలు చేస్తూ మీ వెంటే మేమున్నామంటూ నీరాజనం పలుకుతున్నారు. సర్పంచ్ ఎన్నికల మొదలైనట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో భాగంగా ఆదివారం సోమందేపల్లి మేజర్ పంచాయతీ వైసిపి సర్పంచ్ అభ్యర్థి డీసీ అశోక్ ని ఆప్యాయంగా కలిసి సన్మానం ముస్లిం సోదరులు చేశారు. ఆయన నివాసంలో ముస్లిం మైనార్టీ సోదరులు ఆయన్ని కలిసి అభినందనలు తెలిపారు. డిసెంబర్ 2న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో వైసిపి పార్టీని గెలిపించి మిమ్మల్ని అధిక మెజారిటీతో విజయం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మేజర్ పంచాయతీ వైసిపి సర్పంచ్ అభ్యర్థి డిసి అశోక్ ను పూల మాలలు వేసి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

తెల్లవారుజామునే వార్డుల్లో పారిశుద్ధ్య తనిఖీలు..

అధికారులతో కలిసి పర్యటించనున్న కమిషనర్



ప్రొద్దుటూరు, నవంబర్ 15, (సీమవార్త): పట్టణంలోని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేలా మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటనలకు శ్రీకారం చుట్టారు. సోమవారం నుంచి ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు వివిధ వార్డుల్లో పర్యటించి మౌలిక వసతులు, పారిశుధ్య పనుల నిర్వహణను స్వయంగా పరిశీలించనున్నారు. ఈ మేరకు అన్ని విభాగాల సెక్షన్ హెడ్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు, అడ్మిన్లు నిర్ణీత సమయానికి సంబంధిత వార్డుల్లో అందుబాటులో ఉండాలని కమిషనర్ ఆదేశించారు. పర్యటనలో భాగంగా డ్రైనేజీ వ్యవస్థ పనితీరు, మురుగునీటి సమస్యలు, రహదారుల పరిస్థితి, మరమ్మతుల అవసరం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్య పనుల పురోగతిని పరిశీలించనున్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత విభాగాల సమన్వయంతో పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అధికారులందరూ సమయపాలన పాటిస్తూ ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు క్షేత్రస్థాయి పర్యటనలకు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేశారు.

జిల్లా స్థాయి సామాజిక సేవా సంస్థకు దినేష్ కుమార్ గుప్తా సారథ్యం

-వైఎస్ఆర్ కడప జిల్లా ఆవోపా అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక

-పులివెందుల వాసికి దక్కిన అరుదైన గౌరవం



పులివెందుల నవంబర్ 15 (సీమ వార్త): సామాజిక సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేస్తూ, సేవా రంగంలో మరింత విస్తృత బాధ్యతలు నిర్వహించే అవకాశం పులివెందులకు చెందిన ఎం. దినేష్ కుమార్ గుప్తాకు దక్కింది. వైఎస్ఆర్ కడప జిల్లా ఆవోపా అధ్యక్షుడిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పులివెందుల అవోపా అధ్యక్షుడు దొంతు మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. వృత్తిరీత్యా మెడికల్ స్టోర్స్ నిర్వహిస్తున్న దినేష్ కుమార్ గుప్తాకు జిల్లా స్థాయి బాధ్యతలు దక్కడం పట్ల ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మిత్రబృందం ఆయన ఎన్నికను గర్వకారణంగా భావిస్తూ అభినందనలు తెలిపింది. కొత్త బాధ్యతలతో సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తూ, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవాలని మిత్రులు ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, పులివెందుల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడకుండా చర్యలు..

ఎగ్జిబిషన్ బకాయిలు వసూలు చేయాలని నంద్యాల రాఘవరెడ్డి ఆదేశం



ప్రొద్దుటూరు, నవంబర్ 15, (సీమవార్త): మున్సిపాలిటీకి ఎగ్జిబిషన్ కాంట్రాక్టర్ చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే వసూలు చేయాలని మున్సిపల్ ప్రతిపాదిత చైర్మన్ నంద్యాల రాఘవరెడ్డి ఆదేశించారు. బకాయిలు చెల్లించకుండా ఎగ్జిబిషన్ సామగ్రిని తరలించేందుకు ప్రయత్నించడాన్ని మున్సిపల్ అధికారులు అడ్డుకున్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు సంబంధించి మున్సిపాలిటీకి చెల్లించాల్సిన నగదును కాంట్రాక్టర్ ఇప్పటివరకు చెల్లించలేదని, పలుమార్లు కోరినా స్పందించలేదని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఎగ్జిబిషన్‌లోని సామగ్రిని బయటకు తరలించేందుకు ప్రయత్నించగా, సమాచారం అందుకున్న అధికారులు అక్కడికి చేరుకుని అడ్డుకున్నట్లు వివరించారు. ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ ప్రతిపాదిత చైర్మన్ నంద్యాల రాఘవరెడ్డి, మున్సిపాలిటీకి రావాల్సిన బకాయిలను తప్పనిసరిగా వసూలు చేయాలని, బకాయిలు పూర్తిగా చెల్లించే వరకు ఎగ్జిబిషన్ సామగ్రిని తరలించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని ఆదేశించారు. మున్సిపాలిటీ ఆదాయానికి సంబంధించిన విషయంలో నిర్లక్ష్యం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు కమిషనర్ వెల్లడించారు.

అభాగ్యుల ఆత్మీయ స్మరణలో స్వర్గీయ ఫాదర్ రాజారెడ్డి జన్మదిన వేడుకలు



మైలవరం, నవంబర్ 15, (సీమవార్త): అనాథలు, హెచ్ఐవీ బాధితులు, వయోవృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించిన స్వర్గీయ ఫాదర్ రాజారెడ్డి అలియాస్ డాడీ జన్మదిన వేడుకలను ఆదివారం మైలవరం సమీపంలోని డాడీహోమ్‌లో నిర్వహించారు. కడప జిల్లాకు చెందిన రాజా ఫౌండేషన్ కేర్ అండ్ షేర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ సీఈఓ, పూజ ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ భూపాని కవిత నేతృత్వంలో రాజారెడ్డి ఫొటో వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాడీహోమ్‌లో ఆశ్రయం పొందుతున్న అనాథ పిల్లలు, హెచ్ఐవీ బాధితులు, వయోవృద్ధులు కార్యక్రమంలో పాల్గొని రాజారెడ్డిని స్మరించుకున్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని భావోద్వేగంతో శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప జిల్లా బీజేపీ మీడియా కన్వీనర్, ప్రముఖ బీసీ నాయకురాలు భవ్య దొండ్లవాగు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజారెడ్డి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో డాడీహోమ్‌లోని పిల్లలు, బాధితులు, వయోవృద్ధులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

సర్పంచ్ అభ్యర్థి పై మారుతున్న సమీకరణలు

కూటమి ఎంపీటీసీల గెలుపు కోసం మీ కృషి అమోఘంమన్న గ్రామ యువత



సోమందేపల్లి నవంబర్ 15 సీమ వార్త ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల కోసం ముమ్మర ప్రచారం చేసిన బీజేపీ యువ నాయకులు ఎస్ ఆర్ పార్థసారథిరెడ్డి ని గ్రామ యువత ఆదివారం కలిసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీటీసీ ఎన్నికల సమయంలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థులు కోసం పార్థ ముమ్మర ప్రచారం చేశారని, మీ వెంటే మేము ఉంటామని త్వరలో రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కూడా మీకు తోడుగా నిలబడి ఉంటామని హామీ యువత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మనాభా చారి, నటరాజుచారి, నాగరాజు, యాదవ్,గోపీ,నాయుడు, ప్రతాప్,కాలాచారి, ఉత్తప్ప,కృష్ణమూర్తి, రామాంజి, యాదవ్,నరష్,ఓబులేసు, గంగాధర్,గణేష్ యాదవ్ రామాంజి, సోమ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తొలి కార్తీక సోమవారం సందర్భంగా రామేశ్వరంలో స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు



ప్రొద్దుటూరు, నవంబర్ 15, (సీమవార్త): కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా ఈ నెల 16వ తేదీన రామేశ్వరం గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుంచి స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు విశేష హోమం నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటల నుంచి కుంకుమార్చన, దశహారతి కార్యక్రమాలు జరిపిన అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను మంగళవాయిద్యాల నడుమ రామేశ్వరం గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి, అమ్మవార్ల దివ్య ఆశీస్సులు పొందాలని రామేశ్వరం గ్రామ పెద్దలు కోరారు.

అక్షర యోధులకు వందనం
స్వేచ్ఛ వాణికి పట్టాభిషేకం

-నేడు జాతీయ పత్రికా దినోత్సవం

మిట్ట మహేష్ సీనియర్ జర్నలిస్ట్ పులివెందుల



పులివెందుల నవంబర్ 15 (సీమ వార్త):ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగానికి ప్రత్యేక స్థానం ఉంది. ప్రజల గొంతుకగా, సమాజానికి దిక్సూచిగా, పాలకుల తప్పిదాలను ఎత్తిచూపే అక్షర ఆయుధంగా పత్రికలు నిలుస్తున్నాయి. అధికారంలో ఉన్నవారికి ప్రజల సమస్యలను వినిపించడంతో పాటు, పాలనలోని లోటుపాట్లను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికల పాత్ర అనన్యసామాన్యం. అందుకే ప్రజాస్వామ్యానికి పత్రికా రంగం నాలుగో స్తంభంగా గుర్తింపు పొందింది. ఒకప్పుడు వార్త ప్రజల చెంతకు చేరాలంటే పత్రిక కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది. తెల్లవారుజామున ఇంటి ముంగిట పడే దినపత్రిక కోసం పాఠకులు ఆసక్తిగా ఎదురుచూసేవారు. గ్రామంలో జరిగిన చిన్న సంఘటన నుంచి దేశాన్ని ప్రభావితం చేసే కీలక పరిణామం వరకు పత్రికలే సమాచార వారధిగా ఉండేవి. కాలక్రమేణా సాంకేతిక పరిజ్ఞానం విస్తరించింది. టెలివిజన్ ఛానళ్లు, వెబ్‌సైట్లు, సామాజిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చాయి. క్షణాల్లో వార్త ప్రపంచమంతా వ్యాపించే పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ విశ్వసనీయత, విశ్లేషణ, సమగ్ర సమాచారం విషయంలో పత్రికలకు ప్రత్యేకమైన గుర్తింపు కొనసాగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో పత్రికా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వేగంగా వార్తను అందించాలనే పోటీలో వాస్తవాలను నిర్ధారించుకోవడం అత్యంత కీలకంగా మారింది. అసత్య ప్రచారాలు, నిరాధార కథనాలు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వార్తలను వక్రీకరించే ధోరణులు ప్రజల్లో విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి తరుణంలో జర్నలిస్టులు వాస్తవాలకు ప్రాధాన్యతనిస్తూ, నిష్పాక్షికతను పాటిస్తూ, ప్రజా ప్రయోజనాలే పరమావధిగా పనిచేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న విలేకరుల పాత్ర ఎంతో కీలకం. మారుమూల పల్లెల్లోని సమస్యలు, రైతుల కష్టాలు, పేదల ఆవేదనలు, విద్యార్థుల ఇబ్బందులు, ప్రజాప్రతినిధుల హామీలు, అధికారుల నిర్లక్ష్యం వంటి అంశాలను వెలుగులోకి తీసుకువచ్చేది స్థానిక విలేకరులే. ఒక గ్రామంలో తాగునీటి సమస్యను, మరోచోట రహదారి దుస్థితిని, ఇంకోచోట పేద కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాన్ని అక్షరాల రూపంలో సమాజం ముందుంచేది వారే. వారి కలం నుంచి జాలువారే వార్తలు ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలను చూపిస్తున్నాయి. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టుల జీవన పరిస్థితులు మాత్రం ఆశించిన స్థాయిలో మెరుగుపడటం లేదు. తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత కొరత, ఆర్థిక ఇబ్బందులు, వృత్తిపరమైన ఒత్తిళ్లు వంటి సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రజల సమస్యల కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టుల సంక్షేమం, ఆరోగ్య భద్రత, గౌరవప్రదమైన జీవనానికి ప్రభుత్వాలు, యాజమాన్యాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పత్రికా స్వేచ్ఛ అనేది కేవలం జర్నలిస్టుల హక్కు మాత్రమే కాదు.. అది ప్రజల సమాచార హక్కుకు పునాది. ప్రశ్నించే గొంతుకలను గౌరవించడం, విమర్శలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్వీకరించడం పాలకుల బాధ్యత. అదే సమయంలో స్వేచ్ఛ పేరుతో బాధ్యతను విస్మరించకుండా వ్యవహరించడం మీడియా బాధ్యత. నేటి జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పత్రికా స్వేచ్ఛను పరిరక్షించుకోవడంతో పాటు, వృత్తి విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వార్తలో నిజాయితీ, అక్షరంలో నిబద్ధత, విధి నిర్వహణలో నిర్భయత్వం ఉన్నప్పుడే పత్రికా రంగానికి ప్రజల్లో గౌరవం మరింత పెరుగుతుంది. కాలం మారవచ్చు.. సాంకేతికత మారవచ్చు.. వార్తను అందించే విధానం మారవచ్చు. కానీ ప్రజల పక్షాన నిలబడి నిజాన్ని నిర్భయంగా చెప్పే పత్రికా ధర్మం మాత్రం ఎప్పటికీ మారకూడదు. అక్షరం బలంగా ఉన్నంతకాలం ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా పత్రికా రంగం నిలుస్తూనే ఉంటుంది.

నార్సింపల్లి నేనే..
పల్లె పోరుకు పోతుల రెడీ.

.....నార్సింపల్లి పంచాయతీ వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా పోతుల రామకృష్ణారెడ్డి.

-----సేవా కార్యక్రమాతో ప్రజల్లో గుర్తింపు... సర్పంచ్ గా అవకాశం ఇస్తే అదర్శంగా అభివృద్ధి చేస్తా.

గోరంట్ల నవంబర్ 15 సీమ వార్త. గోరంట్ల మండలం నార్సింపల్లి పంచాయతీ పరిధిలోని బాలన్నగారిపల్లికి చెందిన సమాజ సేవకుడు పోతుల రామకృష్ణారెడ్డి వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారు. సేవే లక్ష్యంగా, ప్రజలకు తన వంతు సహాయం అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఆయన గోరంట్ల మండలంలో దాతృత్వానికి మారుపేరుగా గుర్తింపు పొందారు.రామకృష్ణారెడ్డి తన సొంత నిధులతో పేదలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి, దేవాలయాల అభివృద్ధికి నిరంతరం చేయూత అందిస్తున్నారు. ముఖ్యంగా కరోనా విపత్కర సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్లు అందించి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా బూడిదిగడ్డపల్లి సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో అత్యాధునిక ప్లాంట్ ఏర్పాటు చేసి, అక్కడి షిర్డీ సాయిబాబా దేవాలయంతో పాటు చింతలపల్లి, నార్సింపల్లి, బూడిదిగడ్డపల్లి గ్రామాల ప్రజలకు సురక్షితమైన మంచినీటిని ఉచితంగా అందిస్తున్నారు. తాగునీటి అవసరాలను గుర్తించి గ్రామీణ ప్రజలకు నిరంతరం అందిస్తున్న ఈ సేవలు పలువురి ప్రశంసలు పొందుతున్నాయి.నిరుపేదలకు ఆపద సమయంలో అండగా నిలవడం, విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, పాఠశాలలకు సహాయం చేయడం, దేవాలయాల అభివృద్ధికి తోడ్పడటం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. సేవా కార్యక్రమాలకు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రాధాన్యత ఇస్తూ తనకు తోచిన సహాయం అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. ఇప్పటికే వ్యక్తిగతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన పోతుల రామకృష్ణారెడ్డికి నార్సింపల్లి పంచాయతీ సర్పంచ్‌గా ప్రజలు అవకాశం కల్పిస్తే గ్రామాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు మరింత కృషి చేస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మధ్య గుర్తింపు పొందిన ఆయనకు ప్రజల మద్దతు లభిస్తుందా అనేది రానున్న ఎన్నికల్లో ఆసక్తికరంగా మారింది.



ఆధ్యాత్మిక శోభతో అయ్యప్ప ఆలయంలో మండల పూజలు..
భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

ప్రొద్దుటూరు, నవంబర్ 15, (సీమవార్త): స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో మండల పూజా మహోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొవ్వూరు రమేష్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 33 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయంలో అప్పటి నుంచి నిరంతరంగా స్వామివారి పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది నవంబర్ 16 నుంచి డిసెంబర్ 26 వరకు మండల పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివపార్వతుల సదన్‌ను సోమవారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం 18 మెట్ల పూజ, మాలధారణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మండల పూజల్లో భాగంగా ప్రతిరోజూ గణపతి హోమం, ప్రత్యేక పూజలు, హోమాలు, ఉదయం, సాయంత్రం నక్షత్ర హారతి, పడిపూజ, రథోత్సవం తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తామని వివరించారు. ప్రతిరోజూ మధ్యాహ్నం, రాత్రి స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్నామని, మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. నవంబర్ 29న లక్షార్చన, డిసెంబర్ 8 నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అధిక మాసం కారణంగా ఈసారి బ్రహ్మోత్సవాలు రెండు రోజులు ఆలస్యంగా ప్రారంభమవుతున్నాయని, డిసెంబర్ 12న స్వామివారి రథోత్సవం ఉంటుందని వెల్లడించారు. ఆలయంలో నిర్వహిస్తున్న తులాభార సేవను భక్తులు విశేషంగా వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. శివపార్వతుల సదన్ నిర్మాణానికి భక్తులు పెద్దఎత్తున సహకారం అందించారని తెలిపారు. ఇందులో భాగంగా తాను, తన కుటుంబ సభ్యులు రూ.15 లక్షలు, ప్రభాకర్ రెడ్డి రూ.5 లక్షలు, నటకల సతీష్, ఆంజనేయులు, గుత్తి అశోక్ ఒక్కొక్కరు రూ.లక్ష చొప్పున విరాళాలు అందించినట్లు వివరించారు. గండ్లూరు వీర ప్రతాప్ రెడ్డి గ్రానైట్ పనుల కోసం సుమారు రూ.5 లక్షలు విరాళంగా అందించారని తెలిపారు. అయ్యప్ప స్వామివారికి వెండి పీఠం సమర్పించేందుకు కూడా భక్తులు ముందుకు వచ్చారని, త్వరలోనే అది అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నెల 24న కార్తీక పౌర్ణమి సందర్భంగా అమృతేశ్వర స్వామి ఆలయంలో జ్వాలా తోరణం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం, అయ్యప్ప స్వామి దేవస్థానం, అమృతేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు నటకల సతీష్, మనోహర్, టంగుటూరు వినోద్ కుమార్, ప్రకాష్, నందకిషోర్, సుధీర్, వాసు తదితరులు పాల్గొన్నారు.



తొలి రోజే భారీగా నామినేషన్లు..
సర్పంచ్ స్థానాలకు 285, వార్డులకు 281 దాఖలు

కడప, నవంబర్ 15, (సీమవార్త): వైఎస్సార్ కడప జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైంది. మొదటి రోజే సర్పంచ్ స్థానాలకు 285, వార్డు సభ్యుల స్థానాలకు 281 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి వెల్లడించారు. జిల్లాలోని 13 మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన 67 క్లస్టర్ నామినేషన్ కేంద్రాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల అధికారులు నిబంధనల ప్రకారం నామినేషన్లను స్వీకరించారు. మండలాల వారీగా అట్లూరులో సర్పంచ్‌కు 23, వార్డులకు 20, బి.కోడూరులో 10, 4, బద్వేల్‌లో 23, 29, గోపవరంలో 13, 16, కలసపాడులో 30, 39, పోరుమామిళ్లలో 42, 37, ఎస్.ఏ.కే.ఎన్‌లో 29, 11, సిద్ధవటంలో 27, 27, వంటిమిట్టలో 14, 5, నందలూరులో 10, 11, రాజంపేటలో 24, 44, టి.సుండుపల్లిలో 26, 26, వీరబల్లిలో 14, 12 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 16, 17 తేదీల్లో



కూడా నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకోవాలని సూచించారు. కేంద్రాల వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు ప్రజలు, అభ్యర్థులు అధికారులకు సహకరించాలని కోరారు.

ఎన్నికల కోడ్‌తో పీజీఆర్ఎస్ తాత్కాలిక రద్దు

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఈ నెల 16వ తేదీ సోమవారం నిర్వహించాల్సిన పీజీఆర్ఎస్‌తో పాటు రోజువారీ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాలను కూడా రద్దు చేసినట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి డిసెంబర్ 3వ తేదీ వరకు అమలులో ఉండనున్నందున, అప్పటివరకు ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమం నిలిపివేయనున్నట్లు వివరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి నవంబర్ 16న ఫిర్యాదులు, అర్జీల సమర్పణ కోసం కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ సూచించారు.

ప్రశాంతంగా సర్పంచ్ నామినేషన్లు



టి. సుండుపల్లి, నవంబర్ 15సీమ వార్త సుండుపల్లె మండలంలో సర్పంచ్ ఎన్నికల తొలి రోజు నామినేషన్ల ప్రక్రియ పోలీసుల గట్టి బందోబస్తు మధ్య ప్రశాంతంగా ప్రారంభమైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. నామినేషన్ల కేంద్రాల వద్ద పోలీసు సిబ్బంది నిరంతరం పహారా కాస్తూ పరిస్థితులను పర్యవేక్షించారు. అధికారులు ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు.

నేషన్ డెవలప్మెంట్ ఫ్రంట్ (ఎన్డీఎఫ్)ఆవిర్భావము

:-డాక్టర్ పోతుల నాగరాజు.



అనంతపురం నవంబర్ 15, సీమవార్త.ఆంధ్రప్రదేశ్ లో సమాజంలో మార్పు కోసం, రాజకీయాలలో విద్యావంతులు పనిచేయడం కోసం, ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆత్మగౌరవము కోసం, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, కాపు సామాజిక వర్గాల ఐక్యత కోసం నేషన్ డెవలప్మెంట్ ఫ్రంట్ ద్వారా జరుగుతుంది అని, ఈ ఫ్రంట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో జరిగే గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎన్నికల లో పోటీ చేయడం జరుగుతుంది అని డాక్టర్ పోతుల నాగరాజు తెలియచేశారు.ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రంలో అంబేద్కర్, ఫూలే విగ్రహాలకు పూల మాల వేసి ఫ్రంట్ యొక్క అజెండా ను, కార్యాచరణ ను ఈనెల 29 న విజయవాడ ప్రెస్ క్లబ్ వేదిక గా రాష్ట్ర వ్యాప్తంగా మాతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రజాసంఘాలు, ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు, పెన్షనర్స్, న్యాయవాదుల, ఇతర వృత్తి దారుల, బహుజన విద్యావంతులు, మేధావులు, రచయితలు సోషల్ మీడియా ప్రతినిధులతో రాష్ట్రములో 212 సంఘాల కలయిక తో నేషన్ డెవలప్మెంట్ ఫ్రంట్ పనిచేస్తుంది ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్పీఎస్ నాయకులు పుల్లయ్య, శ్రీనివాసులు, శివకృష్ణ, హరి, రామకృష్ణ యాదవ్, ఆర్ఈఎఫ్ నాయకులు నారాయణ నాయక్, చింతన్న, అంజి నేయులు, సురేంద్ర,ఎస్సీ, ఎస్టీ జేఏసీ సాకే శ్రీ హరి, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నాయకులు జయరాం, ఎన్జీఓ సంఘ నాయకులు ఉపాధ్యాయ సంఘ నాయకులు విద్యార్థి సంఘ నాయకులు కుల సంఘ నాయకులు చంద్ర చర్ల హరి యం డి నాగభూషణం రాజేంద్ర ఏపీటీఎఫ్ ప్రభాకర్ కటిక జయరాం జి శ్రీనివాసులు రామకృష్ణ యాదవ్ పెరుగు శివకృష్ణ యాదవ్, ప్రశాంత్, రుద్రంపేట హరి అనిల్ మధు కె వరప్రసాద్ కుళ్ళాయప్ప ఈశ్వరయ్య ఎన్ రాఘవేంద్ర రావు ఆంజనేయులు లక్ష్మీనారాయణ నాగరాజు రాజా వజీద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఆధారంగా ఇంటి దొంగతనం కేసు ఛేదింపు

ముగ్గురు నిందితుల అరెస్ట్.. రూ.4.04 లక్షల నగదు స్వాధీనం

ప్రొద్దుటూరు, నవంబర్ 15, (సీమవార్త): ప్రొద్దుటూరు పట్టణంలోని మోడంపల్లి చాకలి వీధిలో జరిగిన ఇంటి దొంగతనం కేసును ప్రొద్దుటూరు రెండో పట్టణ పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా వేగంగా ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి దొంగిలించిన రూ.5.10 లక్షల్లో రూ.4.04 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. మోడంపల్లి చాకలి వీధికి చెందిన చౌడం రాజారామ్ ఇంట్లో ఈ నెల 7, 8 తేదీల మధ్య రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రధాన ద్వారం గుండా ప్రవేశించి, కప్‌బోర్డు, బీరువాలో భద్రపరిచిన రూ.5.10 లక్షల నగదును అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ నెల 13న రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రొద్దుటూరు డీఎస్పీ సూచనలతో రెండో పట్టణ సీఐ పి.వంశీనాథ్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పలు కోణాల్లో విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా లాడ్జీలను తనిఖీ చేయగా, నేరం జరిగిన సమయంలో ఓ లాడ్జిలో బస చేసిన షేక్ నౌమన్ కదలికలు సీసీ కెమెరాల్లో నమోదైనట్లు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఆదివారం మధ్యాహ్నం 12.45 గంటలకు మండి బజార్ రోడ్డులోని మారుతి అపార్ట్‌మెంట్ పక్కన ఖాళీ స్థలంలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నేరానికి పాల్పడినట్లు అంగీకరించారని, వారి వద్ద నుంచి రూ.4,04,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మిగిలిన మొత్తాన్ని వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేసినట్లు నిందితులు తెలిపారని పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో ప్రొద్దుటూరు పెన్నానగర్‌కు చెందిన షేక్ నౌమన్ అలియాస్ మస్తాన్, జమ్మలమడుగుకు చెందిన మట్టిదున్నల రామలక్ష్మణ్ అలియాస్ రాము, చాపాడు మండలం పల్లవోలు గ్రామానికి చెందిన దుంపల వినోద్ కుమార్ అలియాస్ వినోద్, ప్రస్తుతం కడపలో నివాసం ఉంటున్న వ్యక్తులు ఉన్నారు. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే కేసును ఛేదించి, నిందితులను అరెస్టు చేయడంతో పాటు దొంగిలించిన నగదులో అధిక మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న రెండో పట్టణ సీఐ పి.వంశీనాథ్, ఎస్ఐ ఎస్.మహబూబ్ బాషా, పోలీసు సిబ్బందిని ప్రొద్దుటూరు



డీఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇళ్ల వద్ద, దుకాణాల వద్ద, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

తొలి రోజు సర్పంచ్ స్థానాలకు 25, వార్డులకు 36 నామినేషన్లు



డి.హీరేహాల్, నవంబర్ 15 (సీమవార్త): గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు--2026లో భాగంగా డి.హీరేహాల్ మండలంలో ఆదివారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలిరోజు మండలంలోని 16 గ్రామపంచాయతీల పరిధిలో సర్పంచ్ స్థానాలకు 25, వార్డు సభ్యుల స్థానాలకు 36 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు.

గ్రామాల వారీగా సర్పంచ్ నామినేషన్ల వివరాలు:

గ్రామపంచాయతీ నామినేషన్లు చెర్లోపల్లి1డి.హీరేహాల్ 2 ఓబుళాపురం 2హులికల్ 1 దొడగట్ట 3 కాదలూరు0 జాజరకల్లు 2 ఎం.హనుమాపురం 1 మదనహల్లి 2 మలపనగుడి 1 మల్లికేతి 2 మురడి 1 నాగలాపురం3 గొడిసెలపల్లి 1 పులకుర్తి 2 సోమలాపురం 1 మొత్తం 25 మొత్తంగా తొలిరోజు సర్పంచ్ స్థానాలకు 25, వార్డు సభ్యుల స్థానాలకు 36 నామినేషన్లు నమోదయ్యాయి. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

కరావు లపల్లి తాండ కు చెందిన....15 కుటుంబాలు బిజెపిలో చేరిక.

... పార్టీ కండువా వేసి ఆహ్వానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్.

.... గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చేరికలు.



గోరంట్ల నవంబర్ 15 సీమ వార్త శ్రీ సత్య సాయి జిల్లా పార్టీ కార్యాలయంలో శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రటరీ రామంజి నాయక్ చౌరవతో , వైయస్ఆర్సీపీ పార్టీనుండి గోరంట్ల మండలం కరావులపల్లి తండా నుండి 15 కుటుంబాలు యువకులు పెద్ద ఎత్తున బిజెపి పార్టీలోకి చేయడం జరిగింది వీరికి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు యువకులు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వానికి దేశంలో జరుగుతున్న అభివృద్ధి ఆకర్షితులై ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరామని తెలిపారు పార్టీలో చేరిన వారి పేర్లు హేమ సుందర్ నాయక్,, వి, హేమ సుందర్ నాయక్, ఉమేష్ నాయక్, శరత్ కుమార్, వెంకటేష్, బాలాజీ కిరణ్ నగేష్,వినోద్,లోకేష్,సోమేశ్, కార్తీక్,మోహన్ ప్రేమ్ కుమార్, పవన్ కళ్యాణ్ తదితరులు బీజేపీ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేదర శ్రీనివాసులు, పూల గంగాధర్, వెంకటాచలం,శంకర, నరసింహులు

లేపాక్షి మండలంలో సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

12 గ్రామపంచాయతీల్లో రిజర్వేషన్ల ప్రకటన.. డిసెంబర్ 2న మూడో విడత ఎన్నికలు

లేపాక్షి నవంబర్ 15 సీమ వార్త: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో లేపాక్షి మండలంలోని 12 గ్రామపంచాయతీలకు సంబంధించిన సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారయ్యాయి. రిజర్వేషన్ల వివరాలు వెల్లడికావడంతో గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది. సర్పంచ్ పదవులను ఆశిస్తున్న నాయకులు తమతమ గ్రామాల్లో రాజకీయ సమీకరణాలపై దృష్టి సారిస్తున్నారు.

రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి:

జనరల్: చోళసముద్రం, కంచిసముద్రం, సిరివరం. జనరల్ మహిళ: బిసలమానేపల్లి, కోడిపల్లి, పులమతి. బీసీ: కల్లూరు, మనేంపల్లి. బీసీ మహిళ: కొండూరు, బీసీ మహిళ లేపాక్షి. ఎస్సీ: నాయనపల్లి. ఎస్సీ మహిళ: మైదుగోళం. లేపాక్షి మండలంలోని ఈ 12 గ్రామపంచాయతీలకు మూడో విడతలో భాగంగా డిసెంబర్ 2వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేసే అవకాశం ఉంది. రాబోయే ఎన్నికల్లో గ్రామస్థులు ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తికరంగా మారింది.

కోళ్ల ఫారం... నెలకు రూ.50 వేల లాభం!

సబ్సిడీ న్యూస్ తో తాడిపత్రిలో పెరిగిన ఆసక్తి



తాడిపత్రి నవంబర్ 15 సీమవార్త: సీమవార్త దినపత్రికలో ప్రచురితమైన కోళ్ల ఫారం సబ్సిడీ వార్తకు విశేష స్పందన లభించింది. దీంతో తాడిపత్రిలో యువత, రైతుల్లో ఆసక్తి బాగా పెరిగింది. గుడ్డు ఫారం పెడితే ఎంత? చికెన్ ఫారం పెడితే ఎంత? అని అందరూ ఆరా తీస్తున్నారు. రెండింటి లెక్కలు ఇవిగో మీకోసం.

1. గుడ్డు (లేయర్) ఫారం - నెలకు రూ.50 వేల లాభం

1000 కోళ్లతో లేయర్ ఫారం పెడితే రోజుకు సగటున 800 నుంచి 850 గుడ్లు వస్తాయి. ఒక గుడ్డు రూ.6 చొప్పున లెక్కేస్తే నెలకు రూ.1,44,000 నుంచి రూ.1,53,000 వరకు ఆదాయం వస్తుంది. ఫీడ్, మందులు, కరెంటు, కూలీ ఖర్చు నెలకు రూ.90,000 నుంచి రూ.1,00,000 పోగా, నెలకు రూ.40,000 నుంచి రూ.50,000 వరకు నికర లాభం మిగులుతుంది.

2. చికెన్ (బ్రాయిలర్) ఫారం - బ్యాచ్ కు రూ.70 వేల లాభం

1000 కోళ్లతో బ్రాయిలర్ ఫారం పెడితే 40 నుంచి 45 రోజులకు ఒక బ్యాచ్ వస్తుంది. ఒక కోడి 2 కిలోల బరువు వచ్చి, కిలో రూ.130 చొప్పున అమ్మితే 1000 కోళ్లకు రూ.2,60,000 వరకు ఆదాయం వస్తుంది. కోడి పిల్ల, ఫీడ్, మందులు, కరెంటు, కూలీ కలిపి ఖర్చు రూ.1,85,000 నుంచి రూ.1,90,000 వరకు అవుతుంది. ఖర్చు పోను ఒక బ్యాచ్ కు రూ.60,000 నుంచి రూ.70,000 వరకు లాభం మిగులుతుంది. ఏడాదికి 6 నుంచి 7 బ్యాచ్ లు వేసుకుంటే ఏడాదికి రూ.4 లక్షలకు పైగా లాభం వస్తుంది. "గుడ్డు ఫారంలో ప్రతి నెలా ఆదాయం వస్తుంది. చికెన్ ఫారంలో బ్యాచ్ కు ఒకసారి పెద్ద మొత్తంలో లాభం వస్తుంది. తమకు నచ్చిన దాన్ని ఎంచుకుని చిన్నగా మొదలుపెడితే నష్టం ఉండదు" అని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో లేదా సచివాలయంలో సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు.

గౌతమ్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం...

కూకట్పల్లి : కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ గౌతమ్ నగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలానగర్, చింతల్‌లోని ఆర్.ఎన్.సి. హాస్పిటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి. రమేష్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కశీచి మహేందర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన వైద్య సేవలను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ సి. రమేష్‌తో పాటు సొసైటీ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ముత్యాలమ్మ దేవత నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన....

మహోత్సవాలకు ఎమ్మెల్యే ఎలేటి మహేశ్వర్ రెడ్డి వారికి ఆహ్వానం.

ఆదిలాబాద్ :- నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం యాకర్‌పల్లి గ్రామంలో నవంబర్ 27 నుండి 29 వరకు జరగనున్న శ్రీ ముత్యాలమ్మ దేవత నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మరియు ప్రారంభోత్సవ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఎలేటి మహేశ్వర్ రెడ్డి గారిని గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించారు.ఆదివారం నాడు ఎమ్మెల్యే గారిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాల్వ నరేష్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, మేకల చంద్రశేఖర్, మేకల నవీన్‌తో పాటు పలువురు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.